ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది:13.05.2025 సమయం:18.20 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశం - ఉగ్రవాదుల రహస్య స్థావరాలపై ఖచ్చితంగా దాడి చేయగలదన్న బలమైన సందేశమిచ్చిందని - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.
3. తెలంగాణను నైపుణ్యాభివృద్ధిలో అత్యుత్తమ హబ్ గా మార్చడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు చెప్పారు.
4. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను దెబ్బతీసే ప్రయత్నం ఎవ్వరు చేసినా సహించేది లేదని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.

---------------------

**PM – ADAMPUR**

భారతదేశం - ఉగ్రవాదుల రహస్య స్థావరాలపై ఖచ్చితంగా దాడి చేయగలదన్న బలమైన సందేశమిచ్చిందని - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయంపై మాట్లాడుతూ మోదీ.. ఈ ఆపరేషన్ లో ఉగ్రవాదుల శిబిరాలు

ధ్వంసం అవ్వడమే కాకుండా వారి కుట్రలు కూడా భగ్నమయ్యాయని పేర్కొన్నారు. పంజాబ్ లోని వైమానిక స్థావరం అదంపూర్ లో ఈ రోజు వాయుదళానికి చెందిన సైనికులతో ముచ్చటిస్తూ మోదీ.. ఈ సందేశమిచ్చారు. దేశాన్ని రక్షించడంలో సాయుధ దళాలు చూపించిన ధైర్య సాహసాలను మోదీ ప్రశంసించారు. దేశం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడే ప్రతి సైనికుడి సంకల్పం భారత్ మాతాకి జై అని ఈ సందర్భంగా మోదీ అన్నారు.

**---------- బైట్ నరేంద్ర మోదీ ---------**

**NSD**

-----------------------

**ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క**

తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని పలు గ్రామాల్లో సుమారు 16 కోట్ల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి ఈరోజు శంకుస్థాపన చేశారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లక్ష్మి నరసింహపురం గ్రామంలో జరిగిన బహిరంగ సభలో బట్టి విక్రమార్క మాట్లాడుతూ...... రాష్ట్ర ప్రజల సంక్షేమం, ప్రజా అవసరాల కోసమే రాష్ట్ర బడ్జెట్ ను ఖర్చు పెడుతున్నామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, వెనుకబడిన , గిరిజన నియోజకవర్గాలకు అదనంగా ఇండ్లను ఇవ్వాలని యోచిస్తున్నామని చెప్పారు.

**బైట్ భట్టి విక్రమార్క.... ఉప ముఖ్యమంత్రి**

**పీటీసీ/మహబూబాబాద్**

------------------------

**SKILL TRAINING**

తెలంగాణను నైపుణ్యాభివృద్ధిలో అత్యుత్తమ కేంద్రంగా మార్చడానికి ప్రతి జిల్లాలో నైపుణ్యా శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు చెప్పారు. రంగారెడ్డి  జిల్లా కందుకూర్ మండలం మీర్ ఖాన్ పేట్ లో యంగ్ ఇండియా స్కిల్ విశ్వ విద్యాలయంలో శాశ్వత భవన సముదాయం నిర్మాణ పురోగతిని సమీక్షించారు. విద్యా రంగం పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడానికి, తద్వారా రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి – అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు.

**PTC/RR**

-------------------------

**CJI-RETIREMENT**

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా సుప్రీంకోర్టు 51వ ప్రధాన న్యాయమూర్తిగా ఈ రోజు పదవీ విరమణ చేస్తున్నారు. జస్టిస్ ఖన్నా 2024 నవంబర్ 10వ తేదీన ఈ పదవీ బాధ్యతలు స్వీకరించారు. 6 నెలల పాటు భారత ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. సుప్రీంకోర్టులో రెండవ అత్యంత సీనియర్ న్యాయమూర్తి – జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ని తన వారసుడిగా జస్టిస్ ఖన్నా సిఫారస్ చేశారు.

**NSD**

--------------------------

**మిస్ వరల్డ్**

హైదరాబాద్లో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన 35 మంది పోటీదారులు రేపు చారిత్రక ఓరుగల్లు కోటను, హన్మకొండలోని వేయి స్తంభాల గుడిని సందర్శిస్తారు. ఈ మేరకు జిల్లా యంత్రాగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. రేపు మిస్ వరల్డ్ పోటీదారుల హన్మకొండ, వరంగల్ జిల్లాల పర్యటనపై మరిన్ని వివరాలు మా ప్రతినిధి వీణా వాణి అందిస్తారు.

**వాయిస్ కాస్ట్**

**పీటీసీ**

-------------------------

**ములుగు జిల్లా**

మరో 35 మందితో కూడిన మిస్ వరల్డ్ పోటీదారుల బృందం రేపు సాయంత్రం ములుగు జిల్లాలోని రామప్ప దేవాలయాన్ని సందర్శిస్తుంది. ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. మరిన్ని వివరాలు అందిస్తున్నారు. మా ఆకాశవాణి ప్రతినిధి ప్రతాప్...

**వాయిస్ కాస్ట్**

**PTC Mulugu**

-------------------

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

----------------------

**సంగారెడ్డిలో రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన**

గ్రామీణ రహదారుల నిర్మాణంతో సంగారెడ్డి జిల్లాలో అభివృద్ధికి బాటలు పడతాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. జిల్లాలో ఈ రోజు 90 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పోతిరెడ్డిపల్లి జాతీయ రహదారి రోడ్డు నుంచి భూలక్ష్మమ్మ, కలివేముల రోడ్డు, సదాశివపేట మండలం ఆత్మకూరు నుండి సింగూరు వరకు పలు గ్రామీణ రహదారుల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి - రహదారుల నిర్మాణంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.

**SANGAREDDY PTC**

--------------------------------

**మంచిర్యాల జిల్లా..**

ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను దెబ్బతీసే ప్రయత్నం ఎవ్వరు చేసినా సహించేది లేదని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మంచిర్యాల జిల్లా, జన్నారం మండల కేంద్రంలో ఆదివాసీల మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఈ రోజు మంత్రి పాల్గొన్నారు. ఆదివాసుల హక్కుల కోసం తమ

ప్రభుత్వం పోరాడుతుందని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని చెప్పారు.

**సౌండ్ బైట్....మంత్రి సీతక్క...**

**పిటిసీ, మంచిర్యాల**

-----------------------------

**REV. CBSE RESULTS**

CBSE 10, 12వ తరగతి పరీక్షా ఫలితాలు ఈరోజు ప్రకటించారు. 12వ తరగతిలో గత ఏడాది కంటే ఈసారి 0.41 శాతం అధికంగా 88 శాతానికి మించి విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. ఈసారి ఫలితాల్లో బాలికలు మరోసారి బాలుర కంటే 5.94 శాతం మెరుగైన ఉత్తీర్ణత సాధించారు. ట్రాన్స్ జెండర్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించారు. ఇక పదో తరగతిలో 93.66 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

**NSD**

------------------------

**ADD CBSE RESULTS**

తెలంగాణలో CBSE పదవ తరగతిలో 99.83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. 12వ తరగతి ఫలితాల మాదిరిగానే పదవ తరగతి ఫలితాల్లో కూడా బాలికలు, బాలుర కంటే మెరుగ్గా రాణించారు. బాలికలు 99.86 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు.

**DESK**

-----------------

**WEATHER**

రానున్న ఐదు రోజుల్లో తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే రానున్న ఏడు రోజుల్లో రాష్ట్రంలో చాలా చోట్ల లేదా కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలో ఒకటి రెండు చోట్ల వర్షం కురిసింది. ఖమ్మంలో 41.8 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని వాతావరణ శాఖ తెలిపింది.

**PN**

---------------------------

**FINANCE SECRETARY**

1998 బ్యాచ్ ఐఏఎస్ అధికారి సందీప్ కుమార్ సుల్తానీయాను రాష్ట్ర నూతన ఆర్థిక కార్యదర్శిగా నియమిస్తూ ప్రభుత్వం నిన్న ఉత్తర్వులు జారీ చేసింది. ఎ. శాంతికుమారి ఏప్రిల్ 30వ తేదీన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పదవీ విరమణ చేసిన తర్వాత ఆ పదవీలో బాధ్యతలు స్వీకరించిన ఆర్థిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు స్థానంలో సుల్తానీయ నియమితులయ్యారు. రామకృష్ణా రావు - దశాబ్ద కాలం పాటు ఆర్థిక శాఖను నిర్వహించారు.

**DESK**

----------------------

ఎండ్

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రాత్రి 8 గంటల 20 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

--------------------

**PM-ADAMPUR :** Prime Minister Narendra Modi has given a strong message that India is capable of attacking the terrorist's hideouts with precision. On the success of Operation Sindoor, Narendra Modi said, under the operation, not only the terrorist's camps were destroyed but their nefarious designs and audacity were also defeated. He gave this message while interacting with the air warriors and soldiers at Air Force Station Adampur in Punjab today. He lauded the courage, valor and professionalism of the armed forces in protecting the nation during Operation Sindoor. He said, Bharat Mata Ki Jai is the resolve of every soldier who is ready to sacrifice their lives for the country. **(S/B- PM) NSD 9**

**CJI-RETIREMENT:** Chief Justice of India Sanjiv Khanna will retire today marking the end of his tenure as the 51st Chief Justice of the Supreme Court. He had assumed office on November 10, 2024, and retires after serving as the Chief Justice of India for six months. Justice Khanna has formally recommended Justice Bhushan Ramkrishna Gavai, the second-most senior judge of the Supreme Court, as his successor. The recommendation was made to the Union Ministry of Law and Justice, and once accepted by President Murmu, Justice Gavai will be sworn in as the 52nd Chief Justice of India. NSD 8

**REV. CBSE-RESULTS**: The Central Board of Secondary Education has declared the results for both Class 12 and Class 10 examinations. In Class 12, over 88 percent of students have passed, marking an increase of 0.41 percentage points over last year. Girls have outperformed boys by 5.94 percentage points, with over 91 percent passing the exam. Transgender students have recorded a 100 percent

pass percentage. In Class 10, 93.66 percent of students have cleared the board exams-an increase of 0.06 percentage points from last year. Girls have again outshone boys with 95 percent of them passing. The results are available on the official CBSE website and other digital platforms. NSD 9

**PM-CBSE RESULT:** Prime Minister Narendra Modi congratulated students who have successfully cleared the CBSE Class 12th and 10th examinations. In a social media post, Prime Minister highlighted that the results are a reflection of the students' determination, discipline, and hard work. Addressing those who may be disappointed with their scores, the Prime Minister conveyed that a single exam does not define an individual. NSD 6

**FINANCE SECRETARY:** A 1998 batch IAS officer Sandeep Kumar Sultania is the new Finance Secretary of Telangana. The State Government has issued orders to this effect yesterday. Sultania replaces Finance special chief secretary K. Ramakrishna Rao who took over as the State Chief Secretary on April 30 post retirement of A. Santhi Kumari. Ramakrishna Rao has been holding the Finance portfolio for a decade and was given full additional charge of the post even after his elevation as the Chief Secretary. DESK 7

**WEATHER**) Thunderstorms accompanied by lightning and gusty winds are likely to occur at isolated places in Telangana during the next five days. The Meteorological Centre said in its daily weather report that light to moderate rain or thundershowers is likely to occur at many places or at a few places over the State during the next seven days. Rain occurred at one or two places over Telangana during the last 24 hours. The highest maximum temperature of 41.8 degrees Celsius was recorded at Khammam in Telangana, the report added. PN 7

**KONDA SUREKHA:** State Forest and Environment Minister Konda Surekha today instructed officials to lay special focus on the safety of animals at Nehru Zoological Park in Hyderabad and Kakatiya Zoological Park in Hanamkonda in the wake of sweltering heat conditions in the State. She asked officials to take

necessary steps to supply water and food, especially watermelons and cucumbers to the wildlife. She gave these instructions while participating in a video conference with officials concerned on forest fire accidents and wildlife conservation measures in her chambers in the Secretariat. The Minister enquired about the equipment being used to prevent forest fires across the State and department's readiness. **PN 10**

**ADD CBSE RESULTS:** In Telangana, Class X exams results registered a staggering 99.83 percent of passes. Like in the Class XII results, girls have outperformed boys in the Class X results as well. Girls students recorded a pass percentage of 99.86. **DESK 3**

**BHATTI:** Deputy Chief Misiter Bhatti Vikramarka said that his government is peoples government and we will work for the welfare of people only. Speaking at a public meeting in Baiaram mandal in Mahabubabad district today, the deputy Chief Minister said that the Government is spending more on welfare programmes and to meet people's needs. He reminded that the State government has sanctioned 3 thousand five hundred Indiramma houses and sanctioned additional houses to Scheduled caste and ST constituencies. The Deputy Chief Minister laid foundation stone for development works worth 16 crore rupees. in Laxminarasimhapuram village in the district. **PTC/MBBD(SB)(URDU) 9**

**DEFENCE BUDGET:** The government today informed that the defence budget increased from 2.53 lakh crore rupees in 2013-14 to 6.81 lakh crore rupees in 2025-26. The Ministry of Defence, in a social media post, highlighted that strategic reforms, private sector participation, and innovation have boosted indigenous manufacturing, making India a self-reliant, globally trusted defence exporter while strengthening national security and economic growth. NSD 6

**SKILL TRAINING:** IT and Industries Minister D Sridhar Babu today said skills training centres would be established in every district headquarters to make

Telangana a center of excellence in skill development. He reviewed the progress of construction at permanent campus of the Young India Skills University located in Meerkhanpet at Kandukur Mandal in Ranga Reddy district. Following the site inspection, the Minister held a review meeting with contractor, representatives and concerned officials, directing them to ensure timely completion of the project. Sridhar Babu emphasized that the Young India Skills University was being set up in line with international standards to bridge the gap between academia and industry, thereby generating employment opportunities for the youth of Telangana. Reiterating their commitment, Sridhar Babu assured that every pre-election promise made to the public will be fulfilled. PTC/RR 12

**JOB MELA:** A mega job mela is being organised on Saturday between 8 am & 1 pm, at Red Rose Palace Function Hall in Nampally. In a press release, the organiser, Mannan Khan Engineer, said many companies will be participating in the job mela and offering jobs in various positions in pharma, health, IT & ITes firms, education, banks and others. Work from Home options will also be provided by a few companies. PN

**HEADLINES**

1. Prime Minister Narendra Modi gives a strong message that India is capable of attacking the terrorist's hideouts with precision
2. Deputy Chief Misiter Bhatti Vikramarka says his government is peoples government and will work for the welfare of people only.
3. IT Minister Sridhar Babu says government plan to make Telangana a Center of Excellence in skill development.
4. Central Board of Secondary Education declares results for both Class 12 and Class 10 examinations. In Telangana, girls outperform boys in both exams.

**ORDER**

PM ADAMPUR – BHATTI – SKILL TRAINING – DEFENCE BUDGET – CJI RETIREMENT –

**BREAK**

FINANCE SECRETARY -KONDA SUREKHA – CBSE RESULTS – ADD CBSE RESULTS – PM CBSE – WEATHER – JOB MELA – OTHER ITEMS IF ANY….